


ప్రజలు బుద్ధిచెప్పినా తీరు మార్చుకోని బిఆర్ఎస్ నేతలు

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 01 ఏప్రిల్, 2024 | పేజీలు : 3

# నక్కలగండి ప్రాజెక్టుకు నేటికి అందని సాయం



**ప్రజాపక్షం/చందంపేట :** నల్గొండ జిల్లా చందంపేట మండలం నక్కలగండి ప్రాజెక్టు ప్రారంబించి 20 సంవత్సరాలు గడుస్తున్నా నేటికి ప్రాజెక్టు భూ నిర్వాసితులకు సాయం అందలేదు. 2005లో నక్కలగండి ప్రాజెక్టును ప్రారంభించి పనులు చేపట్టిన ప్రాజెక్టు ప్రారంభించి 20 సంవత్సరాలు గడుస్తున్నా నేటికి ప్రాజెక్టు పూర్తి కాని పరిస్థితి. ప్రత్యేక రాష్ట్రం సాధించుకుని బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా కేసీఆర్ అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలలో ఏ ఒక్క రోజు కూడా ప్రాజెక్టును సందర్శించలేదని, నేటికి ప్రాజెక్టు పనులు పూర్తి కాకపోవడమే కాక, మండలంలోని భూ నిర్వాసితులకు సాయం అందించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ఎన్నికల హామీలో భాగంగా నక్కలగండి ప్రాజెక్టును పూర్తి చేస్తామని, బాధితులకు సాయం అందజేస్తామని చెప్పి మాట తప్పారని అన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరుణంలో త్వరితగతిన నక్కలగండి ప్రాజెక్టుకు నిధులు మంజులు చేసి, ప్రాజెక్టును పూర్తి చేసి, నిర్వాహితులను ఆదుకోవాలని నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజి ఇవ్వాలని కోరారు. నక్కల గండి ప్రాజెక్టు పూర్తి అయితే వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలి...వెంకటయ్య**



ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగాలే పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో తక్షణమే హామీలో భాగంగా నక్కలగండి ప్రాజెక్టును పూర్తి చేసి భూ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇచ్చేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భూములు కొల్పొయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన కోరారు.

# అనుమతి లేని నిర్మాణాలపై చర్యలేవీ..?

**అక్రమ నిర్మాణాలతో పంచాయతీ ఆదాయానికి గండి**
**కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**ప్రజాపక్షం/బీబీనగర్:** హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉన్న బీబీనగర్ మండలంలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. మండలంలోని కొన్ని గ్రామాలలో ఎలాంటి అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా అధికారులు చూస్తు మౌనం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. తాజాగా రంగాపురంలో అనుమతి లేకుండా జరుగుతున్న నిర్మాణంతో గ్రామపంచాయతీ ఆదాయానికి గండిపడుతున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రంగాపురం సర్వే నంబర్ 20లో గతంలో భూమిలేని నిరుపేదలకు వ్యవసాయం చేసుకొని జీవం సాగించేందుకు భూదాన యజ్ఞ బోర్డ్ ద్వారా రెండు ఎకరాల భూదాన భూమిని ప్రభుత్వం కేటాయించింది. ప్రస్తుతం ఆ భూమి 163 జాతీయ రహదారి ప్రక్కన ఉండటం, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విభజన చట్టంలో భాగంగా పరిసర ప్రాంతంలో కేంద్రం అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ ఏయిమ్స్‌ను కేటాయిండంతో భూములకు భారీగా విలువ పెరిగిపోయింది. దీనితో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆ భూమిపై కన్నేసి భూధాన భూముల రైతులకు ఎంతో కొంత ముట్టజెప్పి షాపింగ్ మాల్ లాంటి భారీ నిర్మాణం అక్రమంగా నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్మాణం చేయడం తో అటు గ్రామ పంచాయతీ ఆదాయానికి గండి పడి అభివృద్ధి కుంటుపడుతుందని, అందువల్ల ప్రభుత్వ అధికారులు నిర్మాణ స్థలాలను పరిశీలించి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయం పై బీబీనగర్ పంచాయతీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డిని వివరణ కోరగా గ్రామ పంచాయతీ పరిధిలో అనుమతి లేకుండా నిర్మాణాలు చేయరాదని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.




## జిల్లాలో పోలీసుయాక్ట్ అమలు

ఎస్‌పి చందనా దీప్తి



## టెట్ ఫీజు తగ్గించకపోవడం బాధాకరం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ప్రభుత్వం టెట్ దరఖాస్తు ఫీజు రూ. 1000లను నిర్ణయించి నిరుద్యోగుల పట్ల జాలి చూపకుండా ఫీజును తగ్గించకపోవడం బాధాకరం అని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్‌నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక్క పేపర్‌కు రూ. 1000ల దరఖాస్తు ఫీజును వసూలు చేయడం వల్ల అనేక మంది నిరుద్యోగులు రెండు పేపర్లకు అర్హత ఉండి కూడా డబ్బులు లేక దరఖాస్తు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## లాభాల బాటలో సంఘమిత్ర బ్యాంక్




**ప్రజాపక్షం/నల్లగొండ :** ఖాతాదారుల సేవే లక్ష్యంగా సంఘమిత్ర కో ఆఫరేటివ్ అర్బర్ బ్యాంక్ పని చేస్తూ అందరి మన్ననలు పొందుతుందని బ్యాంక్ ఫౌండర్ అండ్ చైర్మన్ సంఘం రామకృష్ణ తెలిపారు. ఆదివారం పట్టణంలోని రత్న ఫంక్షన్ హాల్‌లో జరిగిన 51వ సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 1998 సంవత్సరంలో స్థాపించిన సంఘమిత్ర కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తూ ప్రతి సంవత్సరం లాభాల బాటలో పయనిస్తుందని పేర్కొన్నారు. 1035 మంది వాటాదారులతో రూ.133.13 లక్షల వాటా ధనము కలిగి ఉందని పేర్కొన్నారు. 2974 మంది డిపాజిట్ దారులతో 78.29 కోట్ల డిపాజిట్స్ సేకరించినట్లు తెలిపారు. లాభాలు 1.81 కోట్లు కలిగి అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ వైస్ చైర్మన్‌లు సన్నిదాన చక్రపాణి, మహ్మద్ షరీఫ్, డైరెక్టర్లు పున్న చండీకేశ్వర్, కొంగరి బిక్షం, గజ్జెల వెంకటేశ్వర్లు, గుండ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామచంద్రస్వామి రథోత్సవం



**ప్రజాపక్షం/నాంపల్లి;** మండల పరిధిలోని మహామ్మదాపురం గ్రామంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి రథోత్సవం బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి రథాన్ని చిన్నా, పెద్ద కలిసి లాగారు. భక్తులు స్వామికి కట్న కానుకలు సమర్పించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతిరెడ్డి, మాజీ ఎంపిపి పూల వెంకటయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి, శివారెడ్డి, వెంకట్‌రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర్లకున్న ఫెడరేషన్‌ను కార్పొరేషన్‌గా మార్చాలి



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** కుమ్మర్లకు గతంలో ఏర్పాటు చేసిన ఫెడరేషన్‌ను ప్రభుత్వం వెంటనే కార్పొరేషన్‌గా మార్చి పాలక వర్గానికి నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మరి బాలకృష్ణ కోరారు. తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కుమ్మరి సంఘం నూతన మండల కమిటీ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఆయనతో పాటు రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి పావణి, జిల్లా అధ్యక్షుడు తాడూరి ఆంజనేయులుతో కలిసి పాల్గొని మాట్లాడారు. కుమ్మర్లు గ్రామీణ స్థాయిలో రాజకీయంగా ఎదిగి నియోజక వర్గంలో కులానికి మంచి గుర్తింపు తీసుకువావాలన్నారు. 50 ఏళ్లు నిండిన కుమ్మరకు ప్రభుత్వం పింఛన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరార. ప్రతి నియోజకవర్గంలో 2 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని, ప్రతి వృత్తిదారునికి విద్యుత్ యాంత్రాలు, యంత్రాలకు సరిపడ ఉచిత కరెంట్ ఇవ్వాలన్నారు. అనంతరం తుర్కపల్లి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా జీవిలీకపల్లి శ్రీనివాస్, గౌరవ సలహాదారుడిగా దేవరుప్పల బాలయ్య మండల అధ్యక్షునిగా దేవరుప్పల అయిలయ్య, ఉపాధ్యాకులు ఇంద్రపాల సత్యనారాయణ,అల్లదుర్గం కరుణాకర్, రేణుకుంట భాస్కర్, ప్రధాన కార్యదర్శి గా నాగాయవల్లి శివరాములు, సహాయ కార్యదర్శి బేతాల బిక్షపతి, కోశాదికారిగా జాగల్లపురం సత్తయ్య, ప్రచార కార్యదర్శిగా కొలనుపాక కొండల్, మీడియా కోఆర్డినేటర్ జీవిలీకపల్లి మహేష్ తో పాటు మండల యూత్ అధ్యక్షులుగా తీగుళ్ల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా జీవిలీకపల్లి రాజులను నియమించారు. నియోజక వర్గం కన్వీనర్ జీవిలీకపల్లి అంజనేయులు, కో కన్వీనర్గా దేవరుప్పల మల్లేశ్,మండల కార్యవర్ల సభ్యులను నియమించారు కుమ్మర్లు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## ప్రమోషన్ లేకుండానే ఉద్యోగ విరమణ దురదృష్టం



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** గత ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణకు మూడు సంవత్సరాలు పెంచిన లాభం లేకుండా పోయిందని, కనీసం ప్రమోషన్ లేకుండా ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ పొందడం దురదృష్టంగా భావిస్తున్నామని ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదావత్ లచ్చిరాం నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇప్పటి ప్రభుత్వమైనా ఎలక్షన్ కమీషన్ అనుమతి తీసుకొని పెండింగ్‌లో ఉన్న డిఎలను విడుదల చేయాలని, ఉపాధ్యాయుల పెండింగ్లో ఉన్న టోకెన్లను క్లియర్ చేయాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధనకై ప్రభుత్వం చొరవ చూపి ఎలక్షన్ తర్వాత ప్రమోషన్స్ బదిలీలు చేపట్టాలని కోరారు.

## సాహితీ మేఖల సంస్థ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** తెలంగాణలోనే మొదటి సంస్థగా పేరొంది నేటికీ సంస్థ ఏర్పడి తొమ్మిది దశాబ్దాలైన సందర్భంగా శ్రీ క్రోధీ నామ ఉగాది పర్వదినాన జిల్లాలో వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన తొమ్మిది మందికి ప్రతిష్టాత్మకమైన సాహితీ మేఖల ఉగాది పురస్కారాలను ప్రముఖులచే అందజేయనున్నట్లు సాహితీ మేఖల ప్రధాన కార్యదర్శి పున్నమి అంజయ్య ఆదివారం తెలిపారు. సుందర దేశికులు(పద్య సాహిత్యం) మునాసా వెంకట్(వచన కవిత్వం) భూతం ముత్యాలు(నవల/ క) స్కైబా( మైనారిటీ సాహిత్యం) డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి( జే ఎన్ టీ యు ఉపకులపతి ఉన్నత విద్యా రంగం) రావిరాలా నర్స(పూర్వ తహశీల్దార్ సేవా రంగం) జి మేఘ(చిత్ర కళా రంగం) పెన్నా మోహన శర్మ ( పంచాంగ క) కొండోజు నవీన్ కుమార్ (అర్చకులు) లకు పురస్కారంతో పాటు సన్మానం ఉంటుంది అన్నారు.

## కల్వరి కరుణ చర్చిలో పార్దనలు

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** మర్రిగూడ బైపాస్ రోడ్డు లోని కల్వరి కరుణ చర్చిలో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ డాక్టర్ వినాయక రావు పునరుత్తరపు సందేశాన్ని అందించారు. ఏసుక్రీస్తు ప్రభు ఈ లోకాన్ని రక్షించడానికి వచ్చి సిలువలో మరణించి మూడవరోజు సమాధి గెలిచి తిరిగి లేచిన దినము ఈస్టర్ పండుగ అని చెప్పారు.

## విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/నేరేడుచర్లః** పట్టణంలోని తహీల్దార్ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కోదండ రామాలయంలో సోమవారం ప్రతిష్టించనున్న విగ్రహాల ఊరేంపు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని శ్రీకోదండరామాలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.పట్టణంలోని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుండి ఉదయం 8 గంటల విగ్రహాల ఊరేగింపు ప్రారంభమవుతుందన్నారు.

## స్త్రీ శక్తి జాతీయ అవార్డు పొందిన లావణ్యకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో ఆదివారం సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్త్రీ శక్తి జాతీయ అవార్డు పురస్కారం పొందిన మల్లికేటి లావణ్య ను ఆదివారం మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌విటిలు శాలువా, మెమోంటంతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్పోర్ట్స్ అసోసియేషన్‌కు చెందిన మహిళా డ్యాన్స్ మాస్టర్ లావణ్యకు జాతీయ స్థాయిఅవార్డు రావడం గర్వించదగ్గ విషయం అని అన్నారు. ఈ అవార్డు రావడానికి కారణమైన క్రాంతి మాస్టర్‌ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శాంసన్, లీగల్ అడ్వైజర్ ఉమామహేష్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణకిషోర్, నిరంజన్, భాస్కర్‌రెడ్డి, సురేష్, జయలక్ష్మీ, ప్రసన్న, వాసు, శ్రీనివాస్ తదితరులు

## కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలి



**ప్రజాపక్షం/మోట-కొండూర్:** భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుటకు పార్టీ శ్రేణులంతా సమన్వయంతో సైనికుల్లా పనిచేయాలని మోట కొండూరు మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎరుకల గణేష్ పార్టీ శ్రేణులను కోరారు. భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గం అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేయాలని నిరంతరం ప్రజల మధ్య ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమం కోసం పని చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గణేష్ కోరారు.

## మదర్ బాబా ఉర్సు ఉత్సవాలకు ఆహ్వానం



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలంలోని షర్బనాపురం గ్రామంలో ఏప్రిల్ ఐదవ తేదీన మదర్ బాబా ఉర్సు ఉత్సవాలకు రావాలని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ బాబు ఆదివారం ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పండుగకు రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బుగ్గ నరేష్, విద్యా కమిటీ చైర్మన్ సిరిగిరి సారయ్య, మాజీ పాల సెంటర్ చెర్మెన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## భర్తను కోల్పోయిన మహిళకు ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/ శాలిగౌరారంః** రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబంలో సంవత్సరంలోపే భర్తను,కొడుకును పోగుట్టుకున్న శాలిగౌరారం ఎస్సి కాలనీకి చెందిన ఎలిజాల బిక్షమమ్మకు స్థానికులు 16500 రూపాయల ఆర్థిక సాయం అందచేశారు.అదే కాలనీకి చెందిన వార్డు మెంబర్ గుండ్ల సురేష్ అనాథ అయిన ఎలిజాల బిక్షమమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని స్థానిక వాట్సాప్ గ్రూపులో పెట్టాడు. వెంటనే స్పందిన స్థానికులు మానవ సేవయే మాధవ సేవగా భావించి తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గుండ్ల సురేష్ ,గుండా శంకర్, గంట మహేష్, బండారు రఘు,తమ్మిశెట్టి వెంకటేష్, బండారు శేఖర్,బండారు లింగయ్య,సుంచు ముత్తయ్య, యాదయ్య పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీకలు ఇఫ్తార్‌విందులు



**ప్రజాపక్షం/కోదాడః** మతసామరస్యానికి ప్రతీకలు ఇఫ్తార్ విందులని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీలరమేష్ అన్నారు.ఆదివారం మున్సిపాలిటి పరిధిలోని 10వ వార్డులో మామిడి రామారావు దంపతులు రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షకులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును ఆమె ప్రారంభించి మాట్లాడారు. మండు వేసవిలో ముస్లిం సోదరులు చేస్తున్న ఉపవాస దీక్షలు ఆటంకం లేకుండా విజయవంతం కావాలని ఆకాంక్షించారు.విందుల ఏర్పాటు హిందూ ముస్లింల సోదరభావానికి నిదర్శనమన్నారు. ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలని ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన రామారావు దంపతులను అభినందించారు.ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో కౌన్సిలర్ మామిడి పద్మావతి,వంగవీటి రామారావు,జాన్ మహ్మద్, మునీర్, అబ్దుల్, నాగుల్, రఫీ, సీతయ్య,కిట్టు,లక్ష్మి నారాయణ,గోపి పాల్గొన్నారు.

## నిరుపయోగంగా నీటి తొట్టెలు

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల వ్యాప్తంగా గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని మూగజీవాల కోసం గ్రామాల శివారులలో నీటి తొట్టలను కోట్ల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేయడం జరిగింది. కానీ నేడు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీటి తొట్టేలు నిరుపయోగంగా ఉండి శిథిలావస్థలకు చేరున్నాయి. కొన్ని చోట్ల మంచిగానే ఉన్నా వాటిలో నీరు లేక పోవడంతో ఎటువంటి ఉపయోగం లేకుండా పోయింది. ఎండలు ముదురుతున్న తరుణంలో నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూగ జీవాల దాహార్తి కొరకు ఏర్పాటు చేసిన నీటి తొట్టెలను నీటితో నింపాలని, అదే విధంగా శిథిలావస్థకు చేరిన వాటిని మరమ్మత్తులు చేయాలని రైతులు కోరుతున్నారు.

## సైదిరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తాం

**ప్రజాపక్షం/వేములపల్లి :** బిజెపి పార్లమెంటు అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్ అన్నారు. బిజెవైఎం జిల్లా అధ్యక్షులు వంగూరు రాఖి సూచన మేరకు ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటు బిజెపి అభ్యర్థి సైదిరెడ్డి గెలుపులో అత్యధిక మెజారిటీని మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం నుండి అందిస్తామని అన్నారు. శానంపూడి సైదిరెడ్డి విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని బిఆర్ఎస్ అభ్యర్థులు భారతీయ జనతా పార్టీతో పోటీలో పడలేరని అన్నారు.

# మాజీ సిఎం కెసిఆర్‌కు ఘనస్వాగతం



**ప్రజాపక్షం/భువనగిరి :** ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎండిన పంటలు పరిశీలనకు భువనగిరి మీదుగా వెళుతున్న మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు స్థానిక జగదేవ్‌పూర్ చౌరస్తాలో యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, భువనగిరి నియోజకవర్గ స్థాయి నాయకులు పాల్గొన్నారు. అనంతరం కెసిఆర్ వెంట ఎండిన పంటల పరిశీలనకు బయలుదేరి వెళ్లారు.



## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ



**ప్రజాపక్షం/నేరేడుచర్లః** నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటి కేంద్రంలోని జాన్‌పహాడ్ రోడ్డు నందు బట్టలు కుట్టుకుని జీవనం సాగిస్తున్న నిరుపేదలైన షేక్ మహేబల్లి, రాపోలు శంకర్ ప్రధానసెంటర్‌లో ఎండలో ఉండి కట్టుమిషన్ పనిచేస్తున్న వీరిని లయన్స్‌క్లబ్ సభ్యులు గుర్తించి క్లబ్ ఆధ్వర్యంలో డిస్టిక్ చైర్ పర్సన్ బట్టు మధు, క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, జోనల్ చైర్మన్ యడవల్లి సత్యనారాయణరెడ్డి ఎండ నుండి రక్షణ కొరకు గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బట్టు మధు, చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వీధుల వెంట కుట్టుమిషన్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్న వారికి, చిరువ్యాపారాలు చేసుకుంటున్న నిరుపేదలకు లయన్స్‌క్లబ్ సేవే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, పూర్వ అధ్యక్షులు సుంకర క్రాంతికుమార్,కందిబండ శ్రీనివాస్,క్లబ్ సభ్యులు కనకయ్య, జగిని సురేష్ పాల్గొన్నారు.

## బిఎస్‌పి నియోజకవర్గం ఇంచార్జి నియామకం



**ప్రజాపక్షం/చండూరుః** బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు నియోజకరవ్గం ఇన్చార్జీగా చండూరు మండలం దోనిపాముల గ్రామానికి చెందిన నేరళ్ల ప్రభుదాస్ నియమితులైయారు. ఆదివారం జరిగిన పార్టీ సమావేశంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు మంద ప్రభాకర్ ,తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ మంతపురి బాలన్న ,పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాగిళ్ళ దయానంద్ ,రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని చేతుల మీదుగా తన నియామక పత్రంను ప్రభుదాస్ అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో బిఎస్పీ పార్టీని ప్రతి గ్రామానికి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ,బిసి, మైనార్టీ వర్గాల తో పాటు అగ్రవర్ణ పేదల పక్షాన నిలబడి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూస్తానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి బిఎస్పీ మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జీగా నియమించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కార్యకర్తలు అధైర్యపడకండి

**ప్రజాపక్షం/గుండాల;** ఆలేరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి కంచుకోటగా ఉందని రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా అధికారంలో లేనప్పటికి రాబోయే రోజులు బిఆర్ఎస్ పార్టీదేనని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరిగౌడ్ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. పార్టీలో జరుగుతున్న తాజా పరిణామాలపై ఆయన స్పందించి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే ధైర్యం అని, పార్టీని నమ్ముకుని నిజాయితీగా పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన వారు నిజమైన కార్యకర్తలు అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కష్టకాలంలో పార్టీ గెలుపుకోసం కష్టపడి పనిచేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1992 నుంచి 1997 వరకు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యను అభ్యసించిన యువతి యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యను బోధించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయురాళ్లను ఆహ్వానించి సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో కత్తుల శంకరయ్య పిఈటి వీరయ్య గణిత శాస్త్రం,బలరాం, సుమతి తెలుగు,సుమిత్ర ఇంగ్లీష్, రమాదేవి సైన్స్ బోధించిన వారిని సన్మానించుకున్నారు. అనంతరం విద్యార్థులు ఆనాటి మధుర జ్ఞాపకాలను ఒకరినొకరు పంచుకుని ఆనందంలో వయస్సుతో తారతమ్యం లేకుండా విద్యార్థి దశకు వెళ్లిపోయారు.

## మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో యాదవ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన నూతన ఆలయం శ్రీ భ్రమరాంబ కేతమ్మ సహిత మల్లిఖార్జున్ స్వామి ఆలయం అవరణంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి తన సొంత నిధులతో ఎల్లమ్మ ఆలయం నిర్మాణం మరియు మల్లికార్జున స్వామీ కళ్యాణం మహోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంట హరికృష్ణ యాదవ్ సంఘం అధ్యక్షుడు మర్ల మల్లేష్, పెద్ద గొల్ల జడిగే మల్లయ్య, శారి గొల్ల మార్ల మల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ నరసింహ, మాజీ సర్పంచ్ శంకరయ్య, బిమనబోయిన బిక్షపతి, సింగిల్ విండో వైస్ చైర్మన్ జడిగే బిక్షపతి మరియు యాదవ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## క్రీస్తు మూడవ రోజు పునరుత్థానం చేసిన మహోన్నత రోజే ఈస్టర్

**ప్రజాపక్షం/నందికొండ :** ఈస్టర్ పండుగను పురస్కరించుకుని నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక సెయింట్ జోసఫ్ చర్చ్ లో శనివారం అర్ధరాత్రి నుండి ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చి పారిష్ ప్రీస్ట్ మధు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే రోజున సిలువపై అవుసులు బాసిన యేసు క్రీస్తు మూడవ రోజు పునరుత్థానం చేసిన మహోన్నత రోజునే ఈస్టర్ అని, క్రైస్తవులు పునరుత్థాన శక్తితో ఆధ్యాత్మికంగా పునీతులు కావాలని అన్నారు. ఈ సందర్భంగా క్రీస్తు సందేశాన్ని భక్తులకు అందించి చర్చిలో ఏసు ప్రభు కోసం ప్రత్యేక పాటలు పాడారు గుడ్ ఫ్రైడే రోజున శిలువ శ్రమను, శిలువ మరణమును పొంది , మూడవ దినమున పునరుత్థానము అయ్యారని, ఆయన తన రక్తములతో పాపాలను కడిగి క్షమాగుణాన్ని అందించారని, క్రీస్తు ప్రభువు పట్ల విశ్వాసము కలిగిన వారికిఆయన అనుగ్రహం ఎల్లవే ళలా ఉంటుందన్నారు. ప్రభువు చూపిన మార్గములో శాంతి, సహనం, పరస్పర సహకార గుణాలతో అందరూ జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ లు అన్నమ్మ, బాల త్రీజ, క్లారా,సంఘ పెద్దలు అంతయ్య, ఫ్రాన్సిస్, రామిరెడ్డి, రమేష్, అంథోని, అదేవిధంగా మహిళలు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక



**ప్రజాపక్షం/ఆలేరు :** భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి రాజు ఆలేరు మండలానికి చెందిన ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడుగా కందుల నాగరాజు, మండల కార్యదర్శిగా కాసుల నరేష్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారికి జిల్లా కార్యదర్శి వనం రాజు నియామక పత్రం అందజేశారు. నూతన కమిటీ మండల సహాయ కార్యదర్శిగా విక్రం, ఉపాధ్యక్షుడు ప్రణయ్, చందు, కళ్యాణ్, రాజు, మల్లికార్జున్, భువనచంద్ర, ప్రదీప్, శ్రీరామ్, కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

## విద్యార్థులు నిర్వహించిన పండుగలు అద్భుతం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండల కేంద్రంలో గల లిటిల్ బరడ్స్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన సంవత్సరంలో వచ్చే పండుగలను ఒకేరోజు పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు నూతన సంవత్సరము తెలుగు ఉగాది మొదలుకొని శ్రీరామనవమి, రాఖీ పండుగ, మహంకాళి అమ్మవారి బోనాలు జాతర, వినాయక చవితి, బతుకమ్మ పండుగ, దుర్గామాత ఉత్సవాలు, దీపావళి, పీర్ల పండుగ, కృష్ణాష్టమి, సంక్రాంతి, క్రిస్టమస్, మహాశివరాత్రి, సమ్మక్క సారలమ్మ జాతరతో పండుగల ముగింపును విద్యార్థులు పాఠశాల ఆవరణలో నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులను ఆనందపరిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మల్లగారి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు శాస్త్ర సాంకేతిక రంగాల్లో హిందూ మత పండుగలను భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుక్క కాశీనాథ్, ఉపాధ్యాయులు ఏలుగల నరేందర్, రామ్మూర్తి మంజుల, శ్యామల హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాపక్షం/కోదాడః మండలంలోని దొరకుంట అగ్రికల్చరల్ ఫీడర్ పరిధిలోని తమ్మబండపాలెం గ్రామం, తమ్మర అగ్రికల్చరల్, అల్వాల్‌పురం అగ్రికల్చరల్ ఫీడర్లలో సోమవారం ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ రూరల్ ఏఈ ఆర్.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఏరియా ఫీడర్లలో లైన్లకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మల నరికివేత పనులు ఉన్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. దీనితో రామాపురం 132కెవి సబ్‌స్టేషన్ నుంచి 33 కెవి తొగర్రాయి ఫీడర్ చెట్లు తొలగింపు, మరమ్మత్తులు ఉన్నందున దానికి ఆల్టనెట్‌గా సప్లై నల్లబండగూడెం నుండి తీసుకుంటున్నాము. సప్లైలో అంతరాయం ఉండదు కానీ ఏదైనా ఎమర్జెన్సీ అయితే ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు తొగర్రాయి పరిధిలో కాపుగల్లు,తొగర్రాయి, గణపవరం,కూచిపుడి, గుడిబండ సప్లైలో అంతరాయం ఉంటుందన్నారు.